

# పెద్ద మనిషి

గుంటూరు స్టేషన్ చాలా కోలాహలంగా ఉంది. ప్లాట్‌ఫారం అంతా ప్రయాణీకులతో, వారికి వీడ్కోలివ్వడానికి వచ్చిన వారితో, ద్రాక్ష పళ్ళు, అరటి పళ్ళు, బిస్కట్లు, కేకులు, కాఫీ, టీ, పత్రికలు మొదలైనవి అమ్మే వాళ్ళతో నిండి ఉంది. విజయవాడ వెళ్ళే ట్రెయిన్ సిద్ధంగా వుంది. దానిలో ఒక మూల కూర్చున్నాను నేను. పెట్టె అంతా పూర్తిగా నిండి పోయింది. ఆమాత్రం కూర్చోటానికైనా చోటు దొరికినందుకు తృప్తిగా ఊపిరి పీల్చాను నేను.

నాకు ఎదురుగా ఒక నవనాగరిక యువకుడు కూర్చుని ఉన్నాడు. దాదాపు పాతికేళ్ళుంటాయనుకొంటాను. పైప్ స్కిన్ పాంటు, టెరిలిన్ షర్టు, చేతికి గోల్డుచెయిన్ రిస్టువాచి, వేలికివజ్రపుటుంగరం మొదలైనవాటితో చూడటానికి ఏ లక్షాధికారి కొడుకో అనిపించాడు. ఇంత డబ్బున్నవాడు ఈ మూడోతరగతి పెట్టె ఎక్కాడేమిటి చెప్మా అనుకున్నాను నేను. అతన్ని చూస్తోంటే ఎక్కడో చూసినట్లనిపించింది. కూలింగ్ గ్లాసు పెట్టుకున్నందువలన మొహం సరిగా కనిపించటంలేదు. ఎక్కడ చూశానా అని గుర్తుకుతెచ్చుకోసాగాను నేను. ఇంతలో ఉక్క పోస్తోంది కాబోలు కూలింగ్‌గ్లాసుతీసి మొహం తుడుచుకున్నాడు. అప్పుడు అతనెవరో వెంటనే గుర్తుకు వచ్చింది. మా ఊరి కరణంగారబ్బాయి చంద్రం అతను. ఒక్కడే కొడుకవటంవల్ల చిన్నప్పటినుంచి అతను ఆడింది ఆట, పాడింది పాటగా సాగింది. అందుకే చదువుసంధ్యలు కూడా వంటపట్టలేదు. ఫోర్తుఫారం మూడుసార్లు దండయాత్రచేసి మానేశాడు. అయినా అంత ఆస్తి ఉన్నప్పుడు చదువెందుకులే అని కరణంగారు కూడా అతని చదువును గురించి అంతగా పట్టించుకోలేదు. నేను మా వూరు వదిలి చాలా ఏళ్ళవటంమూలాన ఈ మధ్య అతన్నెక్కడా చూడటం తటస్థించలేదు. ఇతనేనా ఈరోజు ఇలా తయారయ్యాడు అనుకున్నా.

ఇంతలో ఒక బిచ్చగాడు మా పెట్టెలో ఎక్కాడు. అసలే చోటులేక ఇబ్బంది పడుతున్నారేమో, అందరూ విసుక్కోనటం మొదలెట్టారు. అతనుమాత్రం వీటిని లక్ష్యపెట్టకుండా పాడటం మొదలెట్టాడు. చంద్రానికి అతన్నిచూస్తే అసహ్యం వేసిందని అతని ముఖం చూస్తేనే తెలుస్తోంది. 'ఛీ, ఛీ సోమరిపోతు వెధవలు. ఇలా బిచ్చమెత్తుకుని బ్రతక్కపోతే ఏదైనా పనిచేసుకు బ్రతక్కూడదూ' అని విసుక్కున్నాడు. అక్కడితో ఆగక—

'ఏం గవర్నమెంటండీ? స్వతంత్రం వచ్చి పదహారేళ్ళయినా ఇంకా బిచ్చగాళ్ళ బెడద పోలేదు

---

*చిన్న చిన్న కథల పోటీలో*

**రెండవ బహుమతి**

**(రూ. 25/-)**

*పొందిన కథ;*

రచన :

**డి. ఎస్. రాఘవేంద్రరావు**

బి. ఇ., ఫైనల్,
గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, *కాకినాడ.*

కదా? పంచవర్ష ప్రణాళికలు వేశ మంటున్నారు. దేశం పురోగమిస్తుస్న దంటున్నారు: కాని ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదంటే నమ్మండి. రోజురోజుకు ముందుక పోతున్నా మంటున్నారు కాని నన్నడిగితే వెనక్కి పోతున్నా మంటున్నాను' అని 'ఏమంటారు ? అన్నట్లుగా చుట్టూ ఒకసారి చూశాడ అవుననన్నట్లుగా తల ఊపా( వాళ్ళు.

నేను ఊరుకోలేదు. 'అభివృ చెందటంలేదని ఎవరంటారండీ స్వతంత్రం వచ్చిన నాటికి ( రోజుకీ పోల్చి చూడండి. అభివృ జరిగిందీ లేనిదీ మీకే తెలుస్తుం( పైగా అభివృద్ధిమెల్లిగా జరుగుతుం కాని ఒక్కసారే కావాలం ఏలా వస్తుందండీ?' అన్నా( ఎవరూ మాట్లాడలేదు. చంద్రం ( జవాబు చెబుతాడో నన్నట్టు( అందరూ అతనివైపే చూశారు.

అందరూ తనవంకే చూడ( గుర్తించి చంద్రం ఒక్కసారి గొం( సరిచేసుకొని, జేబు రుమాలు( మొహం తుడుచుకొని మొద పెట్టాడు.

'ఏం అభివృద్ధి సాధిం( దంటారు దేశం? ఈ రైలు బం( చూడండి. మునుపెట్లా ఉండేవ ఇప్పుడుకూడా అట్లానే ఉన్నా( కానీ ఏం మారలేదుగదా. ఎప్పు( గంట, రెండుగంటలు ఆలస్యం రావటమేకాని సరియైన టైము ఒక్కటీ వచ్చిన పాపాన పో( కదా? ఉదాహరణకి ఈ బండే తీ( కోండి. ఇప్పటికే అరగంట ఆల మైంది. ఇంకా బయల్దేరలేదుకద రైళ్ళలో జనం నానాటికీ పెర( తున్నారే కాని తగ్గటంలేదుగద( అలాంటప్పుడు అదనంగా రైలుబం( వేయవద్దండీ. పోనీ కనీసం ( రైలుకీ అదనంగా కొన్ని ( పెట్టెలు తగిలిస్తేనేం? ఇలా కూర్చో డానికి చోటులేక, గాలికూడా రాన డానికి చోటులేకుండా ఎన్నాళ్ళని ప్రయాణం చేయడం? ఈ ఒక్క విష యమేకాదు. ఏదితీసుకున్నా ఇంతే' అని చిన్నఉపన్యాసమిచ్చాడు. పెట్టె లోని వారంతా తమ సాధక బాధ కాలు బాగా చెప్పాడనే ఉద్దేశంతో అతను చెప్పిందాన్ని ఆమోదించారు. నేను అతనికి సమాధాన మిద్దామను కున్నాను. కాని దాంతో వాదన పెరుగుతుందని మాట్లాడకుండా కూర్చున్నాను. ఎవరో ఒకాయన అతన్ని "ఎంతవరకూ చదువుకున్నా రండీ' అని అడిగాడు. 'బి. ఎ.' అని తీవిగా జవాబిచ్చాడు. "హారి పిడుగా, బాగా కోస్తున్నాడే' అని ఆశ్చర్యపోయాను.

ఇంతలో ఒక పల్లెటూరాయన వచ్చి మా పెట్టెలో ఎక్కాడు. చాలా రద్దీగా వున్న కారణం చేత అలాగే ఒక మూల నిలుచున్నాడు. పెట్టెలోనివాళ్ళంతా, ఇప్పటికే చోటులేక మేము ఇబ్బంది పడుతుంటే ఈయన ఎక్కడ నుంచి వచ్చాడా? అన్నట్లు అతన్ని చూశారు. 'తెనాలి వెళ్ళే బండి ఇదేనాండి?' అని ప్రశ్నించాడు ఆయన. 'ఆమాత్రం తెలీకుండా ఎట్లా ఎక్కావయ్యా? అది బ్రాడ్ గేజి, ఇది మీటర్ గేజి. ఆమాత్రం తెలీదూ?' అని విసుక్కుంటూ అన్నాడు చంద్రం. 'అవన్నీ నాకేం తెలుస్తదిబాబూ. సదువుకునోర్ను మీకే తెలియాలి' అన్నాడు ఆయన అమాయకంగా. అక్కడున్న వాళ్ళు ఆయనకి తెనాలి బండి చూపించి వెళ్ళమన్నారు.

"ఇదొకటి. ఏ రైలు ఎక్కడికి వెళుతుందో ఆమాత్రం తెలీదుటండీ? తెనాలి రైలు బ్రాడ్‌గేజి, ఇది మీటరుగేజి. అదిగాక ప్రతి రైలు మీద అది ఏ వూరు వెళుతుందో రాసి వుంటుందాయె. ఆ మాత్రం చూసుకోకూడదూ? ఏదో ఒక రైలు ఎక్కేయడం, తర్వాత అక్కడున్న వారిని అడగటం ఎక్కడికి వెళ్తుందని, ఎందుకు చెప్పండీ ఇవన్నీ. ఇందులో ఇంకో చిత్రం చూశారూ? ఆ రైలు ఎక్కడికి వెళ్తుందో తెలిసి కూడా అడుగుతారు కొంతమంది. ఈ పల్లెటూరి వారంతా అంతే నండీ' అన్నాడు చంద్రం.

ఎవరూ మాట్లాడలేదు. 'తస్సాదియ్యా, నువ్వు పల్లెటూరి వాడివి కాక, లండన్‌నుంచి వచ్చినదొరవా' అనుకున్నాను నేను.

గంట కొట్టారు. గార్డు పచ్చజెండా అటూ ఇటూ ఊపాడు. జేబులోంచి విజిల్ తీసి గట్టిగా ఊదాడు. రైలు పెద్దగా కూతపెట్టి మెల్లిగా కదిలింది. "హమ్మయ్య" అని ఊపిరి పీల్చాడు చంద్రం. 'ఇప్పటికి కదిలింది తీరుబడి చేసుకుని. 'అన్నట్లు నరసరావుపేట ఎన్నిగంటలకు వెళ్తుందండీ ?' అని పక్కనున్నాయనను అడిగాడు. అందరూ ఆశ్చర్యపోయారు. 'ఇది విజయవాడ వెళ్ళే రైలండీ' అన్నాను నేను. 'ఆ!' అని ఆశ్చర్యపోయాడు చంద్రం. అతని ముఖం పాలిపోయింది. రైలు ఇంకా ప్లాట్‌ఫారం దాటలేదు. వెంటనే చకచకా తలవంచుకొని దిగిపోయాడు. పెట్టెలోని జనమంతా నవ్వుకున్నారు.

[ గమనిక : విజయవాడ - గుంటూరు రైలు మార్గం బ్రాడ్ గేజ్‌గా చేయక ముందు జరిగిన కథగా గ్రహింప మనవి. ]

□□□